బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చిట్టెం దంపతులు

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీఎమ్మెల్యే దంపతులు

మక్తల్, ఆగస్టు 19 : తమిళనాడు రాష్ట్రంలోని దిండిగల్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమారుడు మృతి ఎంతో బాధ కలిగించిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులు అన్నారు. సోమవారం నర్సింహులుగౌడ్ నివాస గృహానికి చేరుకొని కొడుకును కోల్పోయిన సందర్భంగా అధైర్య పడొద్దన్నారు. తమిళనాడు నుంచి మృతదేహాన్ని తీసుకొచ్చే చర్యలను వేగవంతం చేస్తామని మాజీఎమ్మెల్యే పేర్కొన్నారు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెలా వేతనాలివ్వాలి

- ప్రభుత్వ జనరల్ దవాఖానలో వసీంకు నివాళి

వసీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఔట్ సోర్సింగ్ వైద్యసిబ్బంది

మహబూబ్‌నగర్, ఆగస్టు 19: ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి నెలనెలా వేతనాలు చెల్లించాలని ఆ సంఘం నాయకుడు కర్ణకామేశ్ ప్రభుత్వాన్ని కోరారు. సూర్యపేట జనరల్ దవాఖానలో ఔట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తూ నెలనెలా వేతనం అందక ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై మృతిచెందిన వసీంకు సోమవారం జిల్లా దవాఖానలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వైద్యసిబ్బంది నివాళులర్పించారు. ఈ సందర్భంగా వసీం చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా కర్ణకామేశ్ మాట్లాడుతూ.. పాలమూరు జనరల్ దవాఖానలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా ఐదు నెలలుగా వేతనాలు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇవ్వడంలో నిర్లక్యం వహిస్తున్నదని మండిపడ్డారు. వేతనాలు సరిగ్గా అందకనే వసీం ఆత్మహత్య చేసుకొన్నాడని వాపోయారు. ప్రభుత్వం వెంటనే తమకు వేతనాలు ప్రతినెలా అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రాములు నాయక్, కుర్మయ్య, కోటేశ్వర్‌రెడ్డి, రంగస్వామి, హరి, వెంకటరామిరెడ్డి, వసుంధర, రాజశేఖర్, సాయన్న, ఉమాలక్ష్మి, నజియా, రంజిత్, సతీశ్, రామానాయుడు, ప్రసాద్, గోపాల్‌నాయక్, రాములు, శివ, ఏఆర్‌టీ డిపార్ట్‌మెంట్, ఈఎన్‌టీ డిపార్ట్‌మెంట్, ల్యాబ్ టెక్నీషియన్, పారా మెడికల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

మక్తల్, ఆగస్టు 19 : కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో సీపీఐ ఏఐటీయూసీ శ్రామిక మహిళా యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ మౌమిత సంఘీభావ ప్రదర్శన చేసి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కొండన్న మాట్లాడుతూ.. సభ్యసమాజం తలదించుకునేలా మౌమితపై లైంగికదాడి చేసిన వారిలో పెద్దలహస్తం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లాసమితిసభ్యులు సంతోష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, ఏఐటీయూసీ నాయకులు సరోజమ్మ నారాయణమ్మ నర్సమ్మ పద్మమ్మ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలి

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

మాగనూర్/ కృష్ణ, ఆగస్టు 19 : దళితుల పెళ్లి గుడిలో చేయొద్దని గుడిబయటకు బహిష్కరించిన ఆలయ పూజారి చక్రపాణిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పెళ్లికొడుకు ఓబులేష్ సోమవారం కృష్ణ ఎస్సై నవీద్‌కు ఫిర్యాదు చేశాడు. కృష్ణ మండలం, ముడుమాల్ గ్రామం నదీతీరంలో ఉన్న యాదవేంద్రస్వామి మఠంలో పెళ్లి ఉన్నట్లు పెళ్లికార్డులో ప్రింట్ చేయించినట్లు తెలిపారు. ఆదివారం ముహూర్తం సమయానికి గుడి దగ్గరికి చేరుకోగానే దళితులకు గుడిలోకి ప్రవేశంలేదని, గుడి బయటనే పెళ్లి చేసుకోవాలని సూచించి, గుడి ముఖద్వారానికి ఆలయ పూజారి తాళం వేసుకొని వెళ్లినట్లు తెలిపారు. చేసేదేమిలేక గుడిబయటనే ఓబులేష్ పెళ్లి చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ప్రజాసంఘాలు సోమవారం ముడుమల్ గ్రామానికి చేరుకొని గుడిఎదుట బైఠాయించడంతో పాటు, అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆలయట్రస్ట్ సభ్యులు మంత్రాలయం నుంచి హుటాహుటిన ముడుమల్ గ్రామానికి చేరుకుని, మనుషులంతా సమానమేనని ఎలాంటి కులమత భేదాలు లేవన్నారు. ఆలయ పూజారిని గుడినుంచి బహిష్కరిస్తే తాము లోపలికి వస్తామని గ్రామస్తులు తెలిపారు. సానుకూలంగా స్పందించడంతో నిరసనను విరమించుకున్నారు. కార్యక్రమంలో మక్తల్ సీఐ, మక్తల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, కేఎన్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, మానవహక్కుల కార్యకర్త మద్దిలేటి, పోలప్ప, మాగనూర్, హిందూపూర్ అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు రమేష్, అనిల్ బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులతోపాటు గ్రామ ప్రజలు పెద్దఎత్తున నిరసనలో పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఊట్కూరులో సోదరునికి రాఖీ కడుతున్న అక్కాచెల్లెల్లు

మక్తల్‌లో తమ సోదరునికి రాఖీ కడుతున్న చిట్టి చెల్లెలు

దేవరకద్రలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

భూత్పూర్‌లో తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్క

అనుబంధాల రాఖీ

■ ఘనంగా రక్షాబంధన్ వేడుకలు ■ శుభాకాంక్షలు తెలుపుకొన్న సోదర, సోదరీమణులు

వెలకట్టలేని బంధాలు, వదులుకోలేని అనుబంధాలను కలిపే మధుర సందర్భమే రాఖీ పండుగ. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమిని మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో వైభవంగా నిర్వహించారు. రక్షాబంధన్ పర్వదినాన్ని అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు ఆప్యాయంగా జరుపుకొన్నారు. అక్కాచెల్లెళ్లు పుట్టినింటికి చేరుకొని అన్నాదమ్ములు క్షేమంగా ఉండాలని రాఖీలు కట్టారు. మిఠాయిలు తిపినిపించి నిండునూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తోటి సహచరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

- నమస్తే నెట్‌వర్క్, ఆగస్టు 19

జడ్చర్లలో మానసిక వికలాంగులు రాఖీలు కడుతున్న దృశ్యం

మరికల్‌లో ఎస్సైకి రాఖీ కడుతున్న కానిస్టేబుల్

మరికల్‌లో అన్నకు రాఖీ కడుతున్న చెల్లి

పేటలో సోదరుడికి రాఖీకట్టిన అక్కలు

పాలమూరు బస్టాండ్‌లో రాఖీ పండుగను నిర్వహిస్తున్న ఆర్ఎం,డీఎం

మక్తల్‌లో సోదరుడికి రాఖీలు కడుతున్న అక్కాచెల్లెలు

భూత్పూర్ చౌరస్తాలో రాఖీ దుకాణం వద్ద మహిళల రద్దీ

తప్పిపోయిన చిన్నారి తల్లిదండ్రుల చెంతకు..

ఊట్కూర్, ఆగస్టు19 : తప్పిపోయిన చిన్నారిని పోలీసులు గంటల వ్యవధిలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ఘటన ఊట్కూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ సురేందర్ కథనం మేరకు వివరాలు ఇలా.. మండలంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన కనకప్ప కుటుంబం సోమవారం తిప్రాస్‌పల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు కుమారుడు ఆకాష్ (4)ఏండ్లు కలిసివచ్చారు. ఈ క్రమంలో భక్తులు

బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

భారీగా తరలిరావడంతో చిన్నారి తప్పిపోయాడు. తప్పిపోయిన బాలుడు ప్రధాన రహదారిపై ఒంటరిగా కనిపించడంతో ఊట్కూరు మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ప్రవీణ్ బాలుడిని చేరదీసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులు సోషల్ మీడియా ద్వారా ప్రచారంచేయడంతో ఆచూకీ తెలుసుకుని సాయంత్రంలోగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఆర్టీసీ డ్రైవర్ కృషిని పోలీసులు, గ్రామస్తులు అభినందించారు.

కమనీయం వేంకటేశ్వరస్వామి కల్యాణం

పాలమూరు, ఆగస్టు 19: మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం సోమవారం కనులపండువగా నిర్వహించారు. స్వామివారికి మంగళవాయిద్యాల మధ్య అమ్మవారికి మాంగళ్యధారణ చేశారు. కార్యక్రమంలో ధర్మకర్త మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

జడ్చర్ల మండలంలో అభివృద్ధిపనులకు నిధులు, రాజాపూర్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.

– జడ్చర్ల/బాలానగర్, ఆగస్టు 19

ఆనవాళ్లకు సజీవసాక్షం ఫొటో

మక్తల్‌లో వేడుకలను నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు

మక్తల్, ఆగస్టు 19 : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద లూయిస్‌డాగ్రే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు శ్రీనివాస్ ఆచారి, ఆడెం రాఘవేంద్ర, పాపిరెడ్డి పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో ..

ఊట్కూర్, ఆగస్టు 19 : మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లూయిస్‌డాగ్రే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌద్రి అశోక్, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి గురునాథ్, రాము, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో ..

మిడ్జిల్, ఆగస్టు 19: మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగానిరహించారు. లూయిస్‌డాగ్రే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సురేశ్, శ్రీనివాస్, ప్రకాశ్, బాబా ఉన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 19: ప్రజా ఫిర్యాదుల స్వీకరణ పరిష్కార దినం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ విజయేందిర బోయి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి. వీటిని కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మోహన్‌రావు, డీఆర్వో రవికుమార్, డీఆర్డీవో నర్సింహులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు నివేదించారు.మొత్తం 50ఫిర్యాదులు అందాయి.

లైబ్రరీలోని పుస్తకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

సౌకర్యాలను ఏర్పాటు చేయాలి

పాలమూరు, ఆగస్టు 19: జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ లైబ్రరీతో పాటు, రాంమందిర్‌చౌరస్తాలో ఉన్న సెంట్రల్ లైబ్రరీలో పాఠకులకు పుస్తకాలతోపాటు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. సోమవారం మెట్టుగడ్డలోని గ్రంథాలయంతోపాటు రాంమందిర్ చౌరస్తాలో ఉన్న సెంట్రల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీలించారు. మెట్టుగడ్డ లైబ్రరీలో స్థలం సరిపోవడం లేదని పాఠకులు, విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే పైభాగంలో ఒక షెడ్డును నిర్మించాలని సెక్రటరీని ఆదేశించారు. జిల్లాలోని 3సైన్స్ లైబ్రరీల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి మనోజ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వకీల్‌రక్షణ చట్టం వచ్చేవరకు పోరాటం

- న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఆగస్టు 19: రాష్ట్రంలో న్యాయవాదులపై నిరంతరంగా పోలీసుల దాడులు కొనసాగుతున్నాయని న్యాయవాదుల రక్షణ చట్టం వచ్చేంత వరకు నిరవధికంగా పోరాటం కొనసాగించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ భారత్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం విధులను బహిష్కరించి జిల్లా కోర్టు గేటు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడురోజుల కిందట కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ సభ్యుడు సంతోష్‌పై బోరబండ ఎస్సై దాడిని ఖండిస్తున్నామన్నారు. న్యాయవాదిపై దాడి చేసిన ఎస్సైపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామనాథ్‌గౌడ్, చంద్రమౌలి, అనంతరెడ్డి, రఘుపతి, కృష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 19: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని దేశవ్యాప్తంగా వెంటనే అమలు చేయాలని జడ్చర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంకల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోరబండ పోలీసులు కూకట్‌పల్లి న్యాయవాది సంతోశ్ పాల్పడిన దాడికి నిరసనగా సోమవారం జడ్చర్లలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు జంగయ్య యాదిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, విశ్వేశ్వర్, ఇఫ్తేకారోద్దిన్ మాలిక్, రమేశ్, తిరుపతి, ఉన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, ఆగస్టు 19: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి న్యాయవాదిపై దాడి చేసిన బోరబండ ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని న్యాయవాదులు రఘువీర్‌యాదవ్, చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు విజయభాస్కర్‌రెడ్డి, నారాయణ, కాళేశ్వర్ పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన సేవలందించాలి

- పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 19: దవాఖానల్లో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించినప్పుడే డాక్టర్లపై నమ్మకం కలుగుతుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా దవాఖానను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని పలు వార్డులు, రక్తనిల్వ కేంద్రాన్ని పరిశీలించారు. ఆగస్టు 1నుంచి ఇప్పటివరకు 263 వైరల్ ఫీవర్ కేసులు, 8డెంగీ కేసులు నమోదయ్యాయని, ప్రతిరోజూ 800 ఓపీ కేసులు చూస్తున్నట్లు వైద్యసిబ్బంది వివరించారు. రక్తనిల్వ కేంద్రంలో 20యూనిట్ల రక్తం నిల్వ ఉందని సూపరింటెండెంట్ మల్లికార్జున్ కలెక్టర్ వివరించారు.

ఈవీఎంల భద్రత ఉండాలి

ఈవీఎంల భద్రతకట్టుదిట్టంగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఈవీఎంగోదాంను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

చిన్నారితో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ఓటరుగా నమోదు చేయాలి

18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో తాసీల్దార్‌లను ఉద్దేశించి మాట్లాడారు. 1జనవరి2025 ప్రామాణికంగా ఓటరు జాబితా సవరణ 2025 పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆగస్టు 20నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయాలన్నారు. నవంబర్ 28 అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మయాంక్‌మిట్టల్, పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

మూసాపేట, ఆగస్టు 19: మండలంలోని కొమిరెడ్డిపల్లికి చెందిన బగ్గి శ్రీనివాసులు గుండెపోటుతో హైదరాబాద్‌లోని కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సోమవారం దవాఖానకు వెళ్లి బాధితుడిని పరమార్శించి, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అదేవిధంగా అడ్డాకుల మండలంలోని గుడిబండకు చెందిన మూసాపేట సూరన్న గుండె ఆపరేషన్ కోసం ఎమ్మెల్యే రేఫర్ మేరకు రూ.లక్ష ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణయ్య, రమేశ్, బాలరాజు తదతరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన

జడ్చర్ల, ఆగస్టు 19: మండలంలోని మాచారంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు విగ్రహ ప్రతిష్ఠాన సందర్భంగా నిర్వహించిన యాగంలో ఎర్రశేఖర్ పాల్గొన్నారు. అలాగే బాదేపల్లి పెద్దగుట్టపై రంగనాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

మాగనూర్ ఎస్సైగా అశోక్‌బాబు

మాగనూరు, ఆగస్టు 19 : మాగనూరు నూతన ఎస్ఐగా అశోక్ బాబు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. స్థానికంగా పనిచేసిన మహ్మద్ అబ్దుల్‌ఖాదర్ తన సొంత పనుల నిమిత్తం లాంగ్‌లీవ్ పెట్టుకోవడంతో ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అశోక్‌బాబు మాగనూరు పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై గా బదిలీపై వచ్చారు.

ఇంపీరియల్ గార్డెన్ సమీపంలోని ఇంట్లో చోరీ

జడ్చర్ల, ఆగస్టు 19: మున్సిపాలిటీలోని ఇంపీరియల్ గార్డెన్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నరేందర్‌సాగర్ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్సై శివానందం తెలిపారు. ఆయన కథనం మేరకు.. నరేందర్‌సాగర్ కల్వకుర్తిలోని బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండడంతో ఈనెల 16న రాత్రి 8గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లాడు. తిరిగి 19వ తేదీ ఉదయం 7:30గంటలకు తిరిగివచ్చాడు. అతను ఇంటికి వచ్చేటప్పటికే తన ఇంటితాళం విరగగొట్టడంతోపాటు తలుపు పక్కనున్న కిటికీ స్క్రూలను తీసివేయడం గమనించాడు. ఇంట్లో వెళ్లి చూడగా బీరువాలోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడం చూసి బీరువాలో ఉన్న బంగారు నగలతోపాటు కొంత నగదు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దొంగిలించిన వస్తువుల విలువ దాదాపు రూ.15వేలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పద్మాశాలీ ప్రతిభా పురస్కారాలు ప్రదానం

పాలమూరు, ఆగస్టు 19: నాగరికతకు మారుపేరుపేరైన పద్మశాలీల వల్లనే సమాజం గౌరవంగా బతుకుతున్నదని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూలు పౌర్ణమి, టీపాపా ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మాశాలీ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పద్మాశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పది, ఇంటర్, ఎంసెట్, నీట్‌లో ప్రతిభ కనబర్చిన పద్మశాలీ విద్యార్థులకు జిల్లా అధ్యక్షుడు అనంతరాములు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్యదర్శులు పద్మనాభుడు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

జడ్చర్ల, ఆగస్టు 19: వానకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో పద్మ పీహెచ్‌సీ సిబ్బందికి సూచించారు. జడ్చర్లలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్‌రెడ్డితో కలిసి సోమవారం తనిఖీ చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. జ్వర సర్వేను పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి మనుప్రియ, సిబ్బంది ఉన్నారు.